సాంఘిక సంస్కరణ-చట్టము

హిందూ వితంతు స్త్రీల మనోవృత్తి సమస్య

రచన: శ్రీ కపిల చినవెంకటరావు

హిందూ వితంతు స్త్రీల యొక్క హక్కులను గురించి ఈ నడుమ రెండు తీర్పులు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో వెలువడ్డవి. అందులో మొదటిది. వితంతువుకు భర్త కుటుంబంనుండి లభించిన మనోవృత్తిని గురించిన తీర్పు ఉన్నది. చీమలకొండ వెంకటేశ్వరులు, యీ పద్మనాభం అను యిద్దరు సోదరులలో వెంకటేశ్వర్లు ఎనిమిదవ సంవత్సరంలో ఒక ఉంపుడు నామా ద్వారా తన భార్యకు పాలు 1కి రు 20—00మనోవృత్తి చెల్లించేలాగున ఏర్పాటుచేసెను. పద్మనాభునికిద్దరు కుమారుళ్ళు, సాంబమూర్తి, గణపతి అను వారు కలరు. వెంకటేశ్వర్లు చనిపోయినది 1907సంవత్సరంలో—1927సంవత్సరంలో వెంకటేశ్వర్లు భార్య తన మనోవృత్తి చాలడంలేదని దావా తేగా ది14—9—28తేదీని వారి ప్రతివాదులు రాజీనామాపడి ఆమె మనోవృత్తి పాలు 1కి రు 35లు హెచ్చింప బడ్డది. ఆ రాజీనామాలో ఇకముందు ఎట్టి సందర్భంలోగాని తనమనోవృత్తి హెచ్చింపమని మరి కోరబోనివెంకటేశ్వరులు భార్య ఒక షరతుకు అంగీకరించింది. ది 10—7—1933 తేదీని పద్మనాభం కుమారులలో సాంబమూర్తి తన ఆస్తి తన పెదరుడు గణపతికి చెందవేస్తూ ఒక సేటిలు మెంటు పత్రము వ్రాసి రిజిస్టరు చేయించెను. ఆ తరువాత సాంబమూర్తి మరణించెను. సదరు సెటిలుమెంటుపత్రం వల్లనేమి, సాంబమూర్తికి వారసుగానేమి గణపతి యీ వత్తుకుటుంబానికి కర్త అయి అనుభవిస్తుండెను. ఇట్లుండగా 1960 సంవత్సరములో వెంకటేశ్వర్లు భార్య కాలమాన పరిస్థితులను బట్టి పాలు 1కి రు 35 లు మనోవృత్తి చాలడంలేదన్నిన్నీ తిరిగి దావా తెచ్చెను. ఆస్తి కిమ్మత్తున్నూ, ఆదాయమున్నూ చాలా హెచ్చినదని ఆమె వాదించెను. తన జీవనానికి రు 35 లచాలడం లేదని కూడా వాదించెను. మొదటి కోర్టు వారు ఆమెకు పాలు 1కి 10 బస్తాల ధాన్యం అప్పట్లో రు 240ల కిమ్మతు చేయునది చొప్పున ఆమెకు మనోవృత్తికిగాను గణపతి చెల్లించవలసినట్లు తీర్మానించెను.

అపీలులో జిల్లా కోర్టు వారు మొదటి కోర్టు ఏర్పాటు చేసిన 10 బస్తాల మనోవృత్తి, చాలా సబబైనదే అని అంగీకరిస్తూ, సెటిలుమెంటు దస్తావేజు ప్రకారం ఆస్తిని పొందిన గణపతికి వెంకటేశ్వర్లుభార్య కు మనోవృత్తి చెల్లించవలసిన బాధ్యత లేదని తీర్మానించి దావా కొట్టి వేసెను. జిల్లా కోర్టు "రామమూర్తి ఎదిరి సీతారామమ్మ" అన్న ఫుల్ బెంచి కేసును అనుసరించి అల్లా చేసెను. లోగడ మద్రాసు హైకోర్టు తీర్పుల ప్రకారము ముందు మనోవృత్తి హెచ్చింపు కోరబోనని ఒక పార్టీ ఒప్పందల అయితే ఆ పార్టీ ఒప్పందలకు బాధ్యత వహించి తీరవలసినదేనని నిష్కర్షగా నిర్ధారణచేయబడి ఉండెను.

అయితే 1956 సంవత్సరపు హిందూ దత్తత మనోవృత్తి పోషణ చట్టప్రకారం బహ్మాండమయిన మార్పులతో వచ్చింది. కామేశ్వరమ్మ ఎదిరి సీతారామమ్మ అనే కేసులో ఆ చట్టంలోని 25 నిబంధన ప్రకారమునకు మనోవృత్తి హెచ్చింపుముందు ముందు ఏ సందర్భంలోను కోరకూడదన్న షరతు, ఒప్పందల, రాజీనామాలోగాని కోర్టు డిక్రీలోగాని ఉన్నదుటికి కాలమాన పరిస్థితుల ననుసరించి మనోవృత్తి హెచ్చింపుకోరుహక్కు మనోవృత్తి దారుకు కలగ చేయ బడ్డది.

గా. న్యాయమూర్తి కోకాసుబ్బారావు గారు తీర్పు చేసినారు. రామమూర్తి ఎదిరి సీతారామమ్మ అన్న పు బెంచి కేసులోని సబబులు పరిశీలించిన్నీ, న్యాయమూర్తి సుబ్బారావుగారు ఆ ప్రకారం తీర్మానం చేయడము జరిగింది. ఆ దర్మిలా రామమూర్తి ఎదిరి సీతరామమ్మ పు బెంచికేసు గోపాలరావు ఎదిరి సీతారామమ్మ అనే పేరులోనున్నిరీ కోర్టుకు అప్పీలుకు పోయింది. సుప్రీంకోర్టు వారు కామేశ్వరమ్మ కేసులో తీర్మానము నామా వంతరమైనా భర్త చనిపోయి ఉన్న కేసులో కూడా భవిష్యత్తులో మనోవృత్తి హెచ్చింపు కోరడం లేదన్న షరతో మనోవృత్తిదారు చేసుకున్నా, అది రాజీనామా రూపేణ అయినా, కోర్టు డిక్రీ రూపేణ అయినా మనోవృత్తిదారు కాలమాన పరిస్థితులు అనగా జీవన వ్యయము, ఆస్తిపైన వరుమానం, అనారోగ్యాదులవల్ల గలిగే ఆకస్మికపు ఖర్చులనగలు రాలు కారణంగా మనోవృత్తి దారు హెచ్చు మనోవృత్తి కోరవచ్చునని తేలుతున్నది.

రెండవ తీర్పు మన హైకోర్టు జారీ చేసినది. వెంకటమ్మ ఎదిరి లచ్చమ్మ అన్న కేసులో అయి ఉన్నది. రాజారెడ్డి, ఆనం నాయన పిటిషనరు. రమణ హిందూ వారసత్వ చట్టంలోని సెక్షను తరగల వారసులలో భార్యలందరిలో ఒకరి యే ఉండగా, ఆయన ఎట్టి ఉయిలను వ్రాయకుండ చనిపోయినట్లయ్యి అనంతమ్మయి భర్త యొక్క యావదాస్తికి వారసురాలైయ్యి చట్టం యొక్క 14 వది ప్రకారం పూర్ణ హక్కులు కలిగిన యజమానురాలైనది. ఆనంతమ్మపునర్వివాహం చేసుకున్నట్లు చెప్పబడ్డది. అలా ఆమె పునర్వివాహం చేసుకున్నందువల్ల ఆమె ప్రథమ భర్త ఆస్తిని కోల్పోవునా అన్న సమస్య వచ్చింది. చట్టం యొక్క 24వ నిబంధన ప్రకారం వితంతువైన కోడలున్నా, వితంతువైన వదినెగాని వరదలుగాని తన ఆస్తిని విల్లు వ్రాయకుండా విడిచి మరణించిన ఉంజమాని పరిణామం లేదీ పునర్వివాహిత లయినట్లయితే వారికి వారసత్వపు హక్కు ఉండదేరు. ప్రస్తుత కేసులో అనంతమ్మ భర్త మరణించేనాటికి అతని భార్యయే. ఉండు, పూర్వమూ, చట్టానంతరమూ మనోవృత్తిదారు భర్త యొక్క మరణంతట స్థిరపడినది. అన్న అంశ అతనికి ముండ మోసి, ఆస్తికి ఏకమాత్రవారసుడైనది. ఇప్పుడు సుప్రీంకోర్టువారు. ఆమె మరునా అనుభవించి, ఆ తరువాత తిరిగొచ్చిన ప్రకారము కామేశ్వరమ్మ కేసులోని ఆడినది. అందువల్ల ఆమె కు ప్రథమభర్త తీర్మానంవల్ల చట్ట పూర్వమైనా, చట్టా రాజారెడ్డి ఆస్తి యందు హక్కులు సరించవు.

వారం వారం: ఆకాశవాణి

(జూలై 13 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు)

అనివార్య కారణాలవల్ల యీ వారంలో మొదటి రెండు మూడుదినాల కార్యక్రమాలు మాత్రమే వినగలిగినవి. ఆ రెండు మూడిని గురించే రెండుముక్కలు. మొదటిది 14 వ తేదీ సోమవారం సాయంత్రం 7—45 నిముషాలకు హైదరాబాదు కేంద్రంనుంచి ప్రసారమయిన రేడియో కళాశాల కార్యక్రమం. అందులో భాగంగా "నిరుద్యోగ సమస్య"పై విద్యార్థుల చర్చ ప్రసారమయింది. దీని నిర్వహణ శ్రీ భరద్వాజ. కళాశాలా విద్యార్థుల స్థాయిలో జరగవలసిన యీ చర్చ నిర్వహణ చాలావుట్టుకు గ్రామసీమల కార్యక్రమంలోని పంతులు, ఎల్లయ్యలచర్చిస్థాయికి దిగజారిపోయింది. విషయగౌరవానికి తగినట్టుగాని, కళాశాల విద్యార్థులచర్చ కుండవలసిన హుందాగాగానిలేదు నిర్వహణ. ఇంకొక విషయం చర్చను నిర్వహించేవారు. చర్చలో పాల్గొనే వారికంటె ఎక్కువసమయం తమ మాటలకు తీసుకోవడం సమంజసంకాదు. ఈ విషయాన్ని గురించే అంబేద్కరుకాసేపు ముచ్చటించిన జ్ఞాపకం. ఇకపోతే విషయ నిర్వచనాన్ని గురించి నిరుద్యోగ సమస్యను రెండురకాలుగా విభజించారు. గ్రామీణ నిరుద్యోగసమస్య, పట్టణ నిరుద్యోగసమస్య, అని. ఈ విభజన కంటె మరో విధంగా విభజించి ఉంటే యింకా బాగుండేది. చదువుకున్నవారి నిరుద్యోగసమస్య, చదువురాని వారి నిరుద్యోగసమస్య, అని అంటే బాగుండేది. ఈ రెండు సమస్యలకూ భేదస్పష్టంగా ఉంది. మొత్తానికి సమగ్ర విస్తరణ కూడా అంత విశదంగాలేదు. నిర్వహణ బొత్తిగా బాగుగలేదు. ఆ గ్రామీణ వాతావరణం వదలికొంచెం సంస్కారం కనిపించి ఉంటే యింకా కొంచెం రక్తికట్టేదేమో. ఒకచోట వృత్తి గౌరవం, పనిగౌరవాన్ని గురించి మాట్లాడుతూ, నిర్వాహకులు — "ఆదేదో false prestige అనో, ఏదో అంటారూ" అని సెలవిచ్చారు. గౌరవభావం అనిపించుకోదు. కట్టి విద్యాహీనతను సుస్థిరంచేసే వాక్యాలు కళాశాల విద్యార్థుల చర్చను నిర్వహించే వారి నోట రాకూడనివి. భరద్వాజగారు యీ స్థాయినుంచి యింకకొంచెం పైకి లేవవెత్తాలి తమనిర్వహణను. గ్రామీణ కార్యక్రమ పుటలవాటులనుంచి బైటపడాలి. ఇక యీ కార్యక్రమంలోని రెండవ అంశం సంగీత ప్రసంగ. అదిమామూలుగానే ఉంది. ప్రత్యేకంగా చెప్పుకోతగ్గదేమీ లేదు. మూడవ అంశం ప్రసరించినది వెరు ప్రసారం చేసిందేలు. "విద్యార్థులకు గాంధిజీ హితవు" శ్రీ మూర్తిగారి ప్రసంగంకూడా యాంత్రికంగా చదవబడింది. మామూలు రేడియోలో అసంబద్ధము అని అందరూ ఒప్పుకునే పై మాత్రము, "క్రిందిపిథంగా వగైరాలు యీ ప్రసంగాలలో రేడియో వారు వదులుతున్నారు అంటే రేడియో వారు యీ పాత్రపటులను అనలుచూస్తున్నారా అనిపిస్తుంది.

ఇక ఆనాటి వికాసతరంగిణి కార్యక్రమం, 9—15 నిముషాలకు ప్రసారమయినది. కూడా ఏమంత బాగులేదు. "తెలుగుభాషా సమితి ఆధ్వర్యాన నిర్వహింపబడింది. ఒక స్త్రీకుటుంబం, ఒక పురుషకుటుంబం, మన ప్రగతిని గురించి ముచ్చటించారు. స్త్రీ కుటుంబం చాలా బాలికా కుటుంబాగునా, పురుషకుటుంబం తెలుగురాని వక్త కుటుంబాలగునా ధ్వనించాయి. వారిప్రసంగాలనీ అంకెలపట్టాలు. ప్రగతిని నిరూపించడానికి అంకెలు సహాయపడతాయని ఒప్పుకున్నా ప్రసంగం అంతా అంకెల పట్టాగా తయారవుతే విసుగుకన్నా. వాటిని నిర్వచించే పద్ధతిని యింకకొంచెం వివరించి యింపుగాచేయవచ్చు. ఉదాహరణకు ఏదేనా విస్తీర్ణాన్నిగాని అంచనాలనిగాని చెప్పేటప్పుడు, 6 లక్షల 32 వేల ఆరువందల నలభై ఒకటి అనిచెప్పడం అనవసరం, సుమారు 6 లక్షల 32 వేలకుపైగా అనిగాని యింకా అవసరమైతే వందల్లక్షలవరకు చెప్పితేవలెను. అలాగే "సున్నా పాయింట్ ఒకటిశాతం అని చెప్పకుండా బదులు "పెర్సెంటు ఒకపాలు అని వచ్చు. పెరుగుదలను సూచించేటప్పుడు నిర్దిష్టంగా ఆ అంకెలను సూచించడం కంటె అంతరాన్ని పోల్చుకోటేవాలు. నాలుగు రెట్లు, నిమిదిరెట్లుమోస్తరుగా. ఇలాగే అంకెలను వినసొంపుగా చేయడానికి అనేక మార్గాలున్నాయి శ్రద్ధతీసుకుంటే. ఇది రేడియోవారి బాధ్యత.

ఇలాగే కార్యక్రమాలను ఆసక్తిదాయకాలుగా చేయడానికి ఎన్నోమార్గాలున్నాయి. అనుసరించాలిగాని.

"కౌండిన్య"

కడుపు సం॥ మైన నొప్పులకు, బాధల చికిత్సకు

బాకలా

(భారత ప్రభుత్వ రిజిస్టర్డ్ నం. 168344)

ఉదరశూల, అష్టశూల, కడుపు నొప్పి, లివరులో నొప్పి, గుండెలో మంట, పుల్లత్రేన్పులు, మలబద్ధకము మొ॥ వాటికి దివ్యౌషధం.

1 సీసా రూ॥ 3/- 3 సీసాలు రూ॥ 8.50 ప్యాకింగ్ మరియు పంపుటకయ్యే ఖర్చులు ఆదనం. కొరినచో టోకు ధరలు తెలుపబడును.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

ది బాక్‌లా ఔషధాలయం

149, మహాత్మా గాంధి-రోడ్, కలకత్తా-7

Telugu

R.S.

DAYAL INK REGD.

దయాల్ ఇంక్

BEST FOR ALL PENS

DAWALBAGH INK FACTORY

KAKINADA

'సబ్ కో సన్మతి దే భగవాన్'

శ్రీ కామబుషి సత్యనారాయణవర్మ

"ప్రజాస్వామ్యంలో క్రమశిక్షణ కావాలి. సహనం, పరస్పర గౌరవభావం ఉండాలి. స్వేచ్ఛను అనుభవించేవారు ఇతరుల స్వేచ్ఛనుకూడ మన్నించాలి. ప్రజాస్వామ్యంలో పరస్పరం చర్చల ద్వారా సమస్యలెప్పుడూ సులువు పరిష్కారాలు చేసుకుంటారు. హింసా దౌర్జన్యాలు వద్దనులలో కాదు"

జవహర్‌లాల్‌నెహ్రూ 1948 ఫిబ్రవరి12

"ప్రజాస్వామ్యం అంటే సహనం. సహనం అంటే మనతో ఏకీభవించే వారి పట్లనే కాదు. మనలో అంగీకరించని వారి పట్లకూడా సహనం చూపాలి". జవహర్‌లాల్ నెహ్రూ 1948 మార్చి 8,

18—5—1940 హరిజన్‌లో గాంధిజీ ఇలా వ్రాశారు:

"క్రమశిక్షణతో జీవించగలవాడే సహజమైన ప్రజాస్వామ్యవాదిగా పరిణమింపబడును. శాంతియుతమైన, మానవ నిర్మితమైన న్యాయధర్మ సూత్రములకు ఎవరైతే హృదయపూర్వకంగా విధేయులై నిర్బంధముగా కట్టుబడి వుంటారో వారిలో ప్రజాస్వామ్యం సహజంగా ఫలిస్తుంది. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజాసేవకు సిద్ధపడువారు ముందుగా ప్రజాస్వామ్య సిద్ధాంతాల పరిక్షకు నిలచి సంతృప్తులు కావాలి. అతడు సంపూర్ణ స్వార్థత్యాగి కావాలి. స్వార్థముతోగాని పార్టీ ప్రయోజనములతోగాని వారి ఆలోచనలు ముడిపడి యుండరాదు. ఇట్టి అర్హతలు గలవారు మాత్రమే శాసనోల్లంఘన మున కర్హులు కాగలరు. వ్యక్తిగత స్వాతంత్ర్యము యొక్క విలువ నాకు తెలుసు. కాని మానవుడు సంఘజీవి అను మాట మరువరాదు. సాంఘిక పురోభివృద్ధికి తన వ్యక్తిగత జీవితమును సరిదిద్దుకుంటూ పోవుట నేర్చుకొని మానవుడినాటి స్థితికి రాగలిగినాడు. కట్టుబాట్లకు లొంగని వ్యక్తిత్వము లడవులలో సంచరించు పశుత్వము వంటిది. వ్యక్తిగత స్వేచ్ఛనూ, సాంఘిక నియమములకూ సమన్వయమును బోధపరచుకోవాలి. సంఘశ్రేయస్సు కొరకూ, సాంఘిక నిబంధనలకూ హృదయపూర్వకంగా విధేయుడగుట ఆ సమాజంలో ఒకజైవ వ్యక్తికి, సమాజమునకు శ్రేయోదాయకమగును." గాంధిజీ మరొక సందర్భంలో ఇలా అన్నారు:

"ప్రజాసమాహారానికి ముందు ఆలోచన, మనస్సు ఉండడు గనుక వాళ్లకు ప్రేరణ చేయడం తేలిక. ఆవేశంలో కార్యరంగంలోనికి దూకుతారు. మరుక్షణంలోనే పశ్చాత్తప్పులౌతారు. ప్రజాస్వామ్య విధానం రూపొందించుటకే నేను సహాయ నిరాకరణం ప్రారంభించాను. 'ఉన్మత్తతతో ఉద్రిక్తులైన సమూహాన్ని అదుపులోనికి తెచ్చుటకంటే పరిపాలనకు అనర్హులైన ప్రభుత్వాన్ని త్రోసిపుచ్చుటమే తేలిక.' ప్రజాస్వామిక పద్ధతుల నలవరచుటలో వోర్మిని కోల్పోతే వోర్మిని కోల్పోతే లక్ష్యసిద్ధిలో విశ్వాసం పోతుంది"

ఇన్నివిధాలుగా గాంధి, నెహ్రూలు ప్రజాస్వామ్య విధానాల ఆచరణ సరించి తమ భావాలు అనేకమార్లు వ్యక్తపరిచినారు. దేశంలో ఈ ప్రజాస్వామ్య పద్ధతుల ఆచరణ చాలా శోచనీయ స్థితిలోనికి దిగజారిపోయింది. 'సంఘ క్షేమంలోనే వ్యక్తిగత క్షేమం ఇమిడియున్నది' అను సూత్రం ఇంకా ఎవరికి వంటబట్టలేదు. స్వాతంత్ర్య సముపార్జనకు ముందున్న దేశభక్తి, త్యాగనిరతి—క్రమశిక్షణ ఎంతగా పతనమైపోయినవో గ్రహించుటకు ఈనాటి పరిస్థితులే ప్రత్యక్ష నిదర్శనంగా ఉన్నాయి. పై పెచ్చు ఈ అరాజక చర్యలన్నింటికి గాంధిజీ శాసనధిక్కార వైఖరి కారణమని చెప్పేవారు కూడా ఉండుట మిక్కిలి దురదృష్టం. ఆయన సత్యాగ్రహమను మాటకూ—ఆవరణకూ ముఖ్య వక్త. ఆయన ఎట్టి వారు సత్యాగ్రహము చేయుట కర్హులు? ఎప్పుడు ఎందుకు చేయవలెను? హింసా పద్ధతులు చెలరేగినప్పుడెట్లు ఈ ఉద్యమం నడపవలెను? అనే విషయాలు విపులంగా చర్చించి దాని విధానాలు సుబోధకరంగానించారు. ఈ రోజులలో జరిగే ప్రతి హింసాకాండా ఆయన రూపొందించిన 'సత్యాగ్రహం—శాసనోల్లంఘనం— నిరాహారదీక్షల' పేరులతో సాగిపోతున్నవి. గనుక ఆయన నిర్వచనములను ఒకమారు సంస్మరిస్తే మనకు ఈనాటి చర్యలలో గల అసంబద్ధత కళ్ళకు కడుతుంది.

సామదాన భేదములనే సాధనోపాయములన్నీ విఫలమైన పిదపనే దండోపాయం చిట్టచివరి సాధనంగా ఉపయోగపడాలి. అదేవిధంగా ఆయన హింసాపద్ధతులకు పూర్తి వ్యతిరేకంగా అహింసా విధానం అవలంబించి ప్రయోగం ఆనాలోచితంగా ఆయన ఎన్నడు యిట్టి ఉద్యమాలను ప్రారంభించలేదు. ప్రత్యర్థిలో హృదయ పరివర్తనం కలిగించి కార్యసిద్ధి పొందటమే గాని వారిలో ఒత్తిడి కలిగించి బలవంతపరచుట దాని లక్ష్యం కాదు. ఏ ఉద్యమంలోనైనా సరే, హింసాయుత వాతావరణం చెలరేగరాదు. ప్రజల దైనందిన జీవనమునకు ఆటంకం కలుగరాదు. ఆస్తులకు నష్టం కలుగజేయరాదు. ఉద్యమకర్త ఎంతో ఆత్మనిగ్రహం—సత్యవ్రత నిష్ఠ— స్వార్థత్యాగం—ఎదుటివారిలో మనఃపరివర్తనం కలిగించగలనైతికనిష్ఠ, మానవత, ఓర్పు సహనం కలిగివుండాలి. ఈ సాధనలో ప్రత్యర్థిపై ఎట్టి ద్వేషం—దురభిప్రాయం ఉండరాదని శతవిధాల ఆయన ప్రబోధించారు.

15—4—1933 హరిజన్ పత్రికలో ఇలా వ్రాశారు.

"సత్యాగ్రహమనే పదం తరచుగా తేలిక మాటగా వూహించి ఆ ముసుగులో హింస చెలరేగుతుంది. ఆ పద ప్రాదుర్భావమునకు కర్తనైన నేను మీకు తెలియపరచునది దేనినగా ఆ ఉద్యమంలో మనో వాక్కాయ కర్మలతో ప్రత్యక్ష సంపర్కాలలోగాని ఏరూపంలో గూడ ఎట్టి హింసకు అందు తావు లేదు. ప్రత్యర్థిపై పరుషవాక్యాలు పలుకుట గాని, వారికి నష్టం కలిగించుటగాని జరిగిన అది ఆ సత్యాగ్రహమును దుర్విని యోగ పరచినట్లు — ఈవిధానం సాత్విక మైనది. ఇది ఎవరి మనసును గాయపరచదు. ఒకానొక అగ్రహావేశ సంజనిత మైనది కాదు. తొందరపాటు చర్యకారాదు. గొంతుకతో అరచి నినాదాలు పలికేది కాదు. ఒకానొక కార్యసిద్ధికి ఒకరిని నిర్బంధించుటకు ఇది పూర్తిగా వ్యతిరేకమైనది. హింసాత్మక చర్యలకు బదులుగా ప్రయోగించుట కుద్దేశించి బడిన విధానము.''

మహాత్ముని రచనలు ఉపన్యాసములు అను గ్రంథమున ఇట్లున్నది. 1919 ఏప్రియలోనో పంజాబ్ వెళ్లు మార్గమధ్యంలో గాంధిజీ అరెస్టు గావింపబడ్డారు. దీనికి ఫలితంగా బొంబాయిలోను యితర ప్రాంతములోను హింసాయుత చర్యలు ప్రకోపించాయి. ఏప్రియల్ 11 న ఆయన పోలీసు సహాయంతో బొంబాయి చేరగానే ఒక సందేశం వ్రాసి అది అన్నీ సమావేశములలోను చదువుమని ఆదేశించారు. "నన్ను నిర్బంధించి పంత మాత్రాన మీలో అంతటి ఉద్రేకం కల్లోలం ఎందుకు ఉదయించాలో నాకు బోధపడుటలేదు. ఇది దుర్మార్గపాలకుల నీచమైనది. సత్యాగ్రహోద్యమంలో చేరిన వారూ ప్రదర్శనంలో పాల్గొన్నవారూ రాళ్లు రువ్వటం, ఇతరులను గాయపరచడం మొదలైన హింసాత్మక చర్యలకు పాల్పడరాదు. బొంబాయిలో సమావేశాలు రాళ్లు రువ్వనారంభించారు. మార్గంలో అవరోధాలు కల్పించి ట్రాములకు, బార్లకు ఆటంకం కలిగిస్తున్నారు. ఇది సత్యాగ్రహం అనిపించుకోదు. ఇట్టి హింసాత్మక చర్యలకు పాల్పడి, అరెస్టు కాబడిన 50 మందిని విడుదల చేయమని కోరుతున్నాము. నిర్బంధింప బడుటయే మన ముఖ్యలక్ష్యం. హింసాత్మక చర్యలలో పాల్గొని నిర్బంధింప బడినవారిని విడుదల చేయమని కోర్టులో ఏవిధంగానే మన న్యాయం లేదు. అని పునర్నిర్వచించారు. ఆ గ్రంథంలో మరొక సందర్భమున "సత్యాగ్రహం పేరుతో గుంపు దహనాలు, ఆయుధాల స్వాధీనపరచుకొనుట బలవంతంగా ధన సేకరణ, రైళ్లు ఆటంకపరచుట, బలిగాపు తీగలు త్రెంపుట, కట్టడా రహితమైన శాసనధిక్కారం అరాచకరుని ప్రార్థించుట తప్ప అన్యథా శరణంలేదు. మనకూ, అదుపులేని పరిస్థితులకూ, అశ్లీల వినాశనమునకు ప్రతీకారమును" అన్నారు.

"సత్యాగ్రహ అహింసాయుధుల సాధనలు విఫలమైన పిదప ఆంతిమ సాధనముగా మాత్రమే ఉపవాసవ్రత దీక్షలకు పూనుకోవాలి. ఇందులో అనుకరణకూడా తావులేదు. ఆత్మబలం లేని వారు ఇట్టి నిరశన వ్రతాల గురించి కలలో నైన తలంచరాదు. సత్యాగ్రహ సమర సాధనలలో ఉపవాసవ్రత మొక శక్తివంతమైన ఆయుధం. ఇది అందరు ప్రయోగించ దగినది కాదు. శారీరక బలం ఉండటం ఒక్కటే దీనికి అర్హత కాదు. భగవంతునిలో అచంచల విశ్వాసం లేనిదే ఇది ఫలించదు. యాంత్రికంగా ఒకరిని చూచి అనుకరించేది కాదు. అది ఆత్మప్రబోధ రూపంలో జరగాలి" అని వివరించారు.

గాంధిజీ రచనలనుబట్టి ఈనాటి ఉద్యమాలన్నీ ఎంతటి అనాలోచిత ఉన్మత్త చర్యలో బోధపడగలదు. దేశం మొత్తంమీద నేడు జరుగుతూన్న ఉద్యమాలు ఎంతటి నిరాశాత్మకంగా ఉన్నవో సుస్పష్టంగాదా, గనుక పెద్దలు, నాయకులు, విద్యార్థి నాయకులు, హింసాత్మక చర్యలకూ — విద్వేషమునుకూడా త్యజించి శాంతిమార్గంలో తమతమ లక్ష్యసిద్ధికి పూనుకొందురు గాక. ఈనాటి కల్లోలిత సాంఘిక వాతావరణలో 'సబ్‌కో సన్మతి దే భగవాన్' అని గాంధిజీవలె పరమేశ్వరుని ప్రార్థించుట తప్ప అన్యథా శరణంలేదు.

స్కెచ్

'కునేగా'

శ్రీమతి వేదుల మీనాక్షి

గడియారం టంగు, టుంగుమని పది గంటలు కొట్టింది.

బ్యాంకు 8 గంటలకే ప్రారంభం. కాని, అంతవరకు జనం అట్టే రాలేదు.

అవాలు 24వ తేదీ. నెల మొదట్లో వున్న రద్దీ నెల చివరి రోజుల్లో వుండదు.

అందువల్ల గుమాస్తా శేఖరం ''పెర్‌ఫ్యూం సాఫ్ ఈజిప్టు'' చదువుతున్నాడు.

శేఖరం ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయాడు. ఉద్యోగ ప్రయత్నంలో తిరిగి, తిరిగి, విసిగి వేసారిపోయాడు. చివరకు బ్యాంకి గుమాస్తా ఉద్యోగంలో యిష్టం లేకపోయినా నిరుద్యోగంకన్న నయం కదా అని చేరాడు.

శేఖరం ఆ ఉద్యోగంలో చేరి ఆరునెలైంది.

సుమారు పాతిక సంవత్సరాల వయస్సు. ఎరుపురంగు కలిసిన తెలుపు ఛాయ. నల్లని, ఒత్తైన జుట్టు. కనలేరిన ముక్కు. తెల్లని స్లాక్, నీలంరంగు పాంటు వేసుకున్నాడు.

ఇంగ్లీషు చదివినా శేఖరానికి తెలుగు సాహిత్యం మీద ఆసక్తి ఎక్కువ. దానికితోడు ఒక కవి మిత్రుడైనాడు. ఆ మైత్రివల్ల ఆతని ఆసక్తి ద్విగుణీకృతమైంది. ఆ మిత్రుని సహాయంతో ప్రబంధాలు చదివాడు. తెలుగుకవుల గొప్పతనాన్ని అవగతం చేసుకున్నాడు.

''పెర్‌ఫ్యూమ్స్ ఆఫ్ ఈజిప్టు'' చదువుతున్నాడు శేఖరం.

''ఏమండీ! మా ఫ్యాస్‌బుక్ వచ్చిందా?'' అని ఒక కస్టమర్ అడిగాడు.

ఒమారు తలెత్తి ఆ వ్యక్తివేపే చూశాడు శేఖరం. . .

మళ్లీ చదువులో లీనమయ్యాడు.

కళ్లతో పుస్తకం చూస్తున్నాడేగాని, అతని మనసక్కడ లేదు. ఈజిప్టు అనగానే 'క్లియోపాట్రా' జ్ఞాపకం వచ్చింది. అనాటి ఈజిప్టులో జరిగిన చరిత్రతో 'క్లియోపాట్రా' పాత్ర ప్రముఖమైంది. ఆమె సౌందర్యం . . . సీజరు క్యాంపులోని కామెలివాసీ చుట్టలో యిమిడి చేరి, దానినుండి నాట్యభంగిమలో బైటకు వచ్చి సీజరు దృష్టిని నాకర్షించిన సన్నివేశం. . .ఇంకా. . . ఇంకా. . .ఏవేవో క్లియోపాట్రా సౌందర్యాన్ని గురించిన విషయాలు అతని మస్తిష్కాన్ని ముసురుకొన్నాయి.

Is this the face that pulled down three empires"

అన్న కవి యెవడు చెప్మా అని ఆలోచిస్తున్నాడు శేఖరం.

''ఈ చెక్కు తీసుకుని పంద రూపాయలివ్వండి''

ఒక కుర్రవాని గొంతువినీ, యాంత్రికంగా చెక్కు అందుకున్నాడు శేఖరం. . . ఒక్కసారి ఆ ప్రాంతమంతా సువాసనతో నిండిపోయింది . . .పెర్‌ఫ్యూమ్స్ ఆఫ్ ఈజిప్టు తాలూకు వాసన లివి. . .అంతాభ్రాంతి.. అని నవ్వుకున్నాడు. మళ్లీ అదే వాసన...ఆటూ యిటూ చూశాడు ఎటుగా వస్తోందో అని. . క్యాషియర్ తనకై ప్రత్యేకించిన గదిలో వున్నాడు. వెనుకవైపు గదిలో మేనేజరు పేరు చదువుతున్నాడు. కస్టమర్ కూర్చునే చోట ఒకరు కూర్చుని వున్నారు. ఇందాక ప్యాబుక్ కోసం వచ్చింతా వ్యక్తే....తన పని లోనే వున్నాడనుకుని కూర్చునివున్నాడు ఇందాకటి నుండి.

ఆ సంగతి శేఖరానికి గుర్తేలేదు.

గుర్తుండడాని కతనిమాట వినిపించుకుంటే కదా . . .

అతని దృష్టి అంతా ఈజిప్టు. . .పెర్‌ఫ్యూమ్స్. . . క్లియోపాట్రా. . . తమ ఆఫీసులో చిత్రంగా సువాసన ఘాటుగా వసాళం అంటుతోంది.

గందం పొడి వెలిగించిన వాసనకా దది. . . అగరువత్తుల వాసనకా దది. . .తల నూనె వాసనా కాదు. . .ఇటువంటిది తనెప్పుడో అఘ్రాణించిన గుర్తు.

ఎక్కడ చెప్మా. . .

. .ఏమండీ చెక్కు యివ్వాను, సొమ్మియ్యలేదండీ'' అన్నాడు వచ్చిన పనికుర్రవాడు.

ఆ మాటతో తన చేతులోని చెక్కుకేసి చూశాడు శేఖరం. 100 రూపాయలకు వ్రాసివుంది. శ్రీ కుమారి వెంకటరమణ అని చెక్కు వ్రాసిన వారి నంతకం చదివాడు. ఇంగ్లీషులోనే వ్రాసివుంది పేరు.

మళ్లీ సువాసన వేసేది. . .చెక్కు ముక్కు పట్టి పెట్టి చూశాడు శేఖరం. . సువాసనలు వెదజల్లుతోంది . .చెక్కు పట్టుకోవడం వల్ల తన చేతికి సువాసన ఎట్టింది..

ఈ అశ్కొంటుగల కుమారి వెంకటరమణ. . . .ఎలా సుకుమారి.. అసూర్యం పశ్య అయుంటుంది. . .ప్రతి కదలికలో. . . ఒక ప్రత్యేకత, సంతరించుకున్న సౌందర్యలాలి... సున్నితమైన హృదయం. . చక్కని అలిరుచులు. . . .అలవాట్లు. . . అమె నడక ప్రతి వస్తువు విలువైనది. . .పరిమళ సంభరితమైనది. . .

ఇల్లాగ చెక్కుచేసి చూస్తూ, ఆలోచిస్తున్న శేఖరానికి ''ఏమండి పాలువు తెలుపు నొక్కమారు మారుతమొలపెన్''అన్న పెద్దన్నగారు మనుచరిత్రలో చెప్పిన పద్యపాదం జ్ఞాపకం వచ్చింది.

''అబ్బ ఎంత గొప్పగా చెప్పాడు అతని జీవితం సామాన్యమైనది. . .ఖాందేవంగా బ్రతికే బ్రాహ్మడు. . .అతని ధర్మపత్ని పనిపాటులలో పతిమతమయ్యే గృహిణి. . . ఇటువంటి వాతావరణంలో. . .తనకు అనుభవంలేని విషయాలను ఎలాగ చెప్పగలిగినాడో ...'' ''ఏమండి పాలువు తెలుపు నొక్కమారుతమొలపెన్'' అన్న భావం యెలా కలిగిందో. . . ఎలా వూహించగలిగినాడో. . . అందుకే ''రవి గాంచనిచో కవి గాంచువేకదా'' అంటారేమో! ....చెక్కుకేసి చూస్తున్న శేఖరం వూహ లివి.

''ఏమండీ! మాప్యాస్‌బుక్కు యియ్యరూ? గంట కాచస్తోందివచ్చి'' అన్నాడు ఇందాకటి నుండి కస్టమర్స్ కూర్చునే చోట కూర్చున్న వ్యక్తి.

తల పంకించాడు శేఖరం అలాగే అన్నట్లు.

శేఖరం మళ్లీ తన చేతిలోని చెక్కు వైపు చూశాడు. . .సువాసన వ్యాఘాతంపాడు.

వెంకటరమణ. . . దివ్యసుందర జీవత మూర్తి. . .ఆమెను చూడాలి. . .ఆమె జీవిత విశేషాలు తెలుసుకోవాలి. . .

ఆతని హృదయం అంతా వెంకటరమణ స్మరణతో నిండిపోయింది. . .

''ఏమండీ! దబ్బివ్వండి. చెక్కు యిచ్చి ఎంతో సేపైందండీ'' అంటున్న కుర్రవాడిని చూశాడు శ